# ఎం.ఫిల్ / పిహెచ్.డి నియమ నిబంధనలు

తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాలలో ఆర్ట్స్, కామర్స్, మేనేజ్ మెంట్, విద్య, న్యాయశాస్త్రం, సామాజిక శాస్త్రాలు, ప్రాచీన భాషలు, విజ్ఞానశాస్త్రం, టెక్నాలజీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, ఇన్ఫర్ మేటిక్స్, లలితకళలు, ఆర్కిటెక్చర్ మరియు భవిష్యత్తులో ప్రకటించే వివిధ విషయాలలో పిహెచ్.డి డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి కింద పేర్కొన్న మరియు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరించడం జరుగుతుంది. ఎం.ఫిల్ /పిహెచ్.డి డిగ్రీలను ప్రదానం చేయడానికి ఈ కనీస నియమ నిబంధనలు కింద పేర్కొన్న విధానం అనుసరించడం జరుగుతుంది.

1. పిహెచ్.డి కోర్సులో ప్రవేశానికి అర్హత. అన్ని విభాగాలలోను, పిహెచ్.డి రిజిస్ట్రేషను /ప్రవేశం పొందడానికి అర్హతాప్రమాణాలు.

   1.1. అభ్యర్థి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీ పొంది ఉండాలి లేదా దూరవిద్య పద్ధతిలో (ఇంజనీరింగ్ /టెక్నాలజీ విభాగాలకు ఇదివర్తించదు) సంబంధిత సబ్జక్టులో లేదా అనుబంధ సబ్జక్టులో 55 % మార్కులకు తక్కువకాకుండా లేదా తత్సమానమైన సిజిపిఏ (CGPA)తో పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పొంది ఉండాలి. (ఎస్.సి /ఎస్.టి/పిహెచ్ అభ్యర్థులు 50 % మార్కులకు తగ్గకుండా లేదా తత్సమాన సిజిపిఏ పొంది ఉండాలి). ఒకవేళ పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీ ఫలితాలు మార్కుల కార్డులు/ట్రాన్స్ క్రిప్ట్ లలో గ్రేడ్లు /క్రెడిట్లు/కుములేటివ్ గ్రేడ్ పాయింట్ ఏవరేజ్ లో ఇచ్చినట్లయితే ఆ గ్రేడ్లను /పాయింట్లను మార్కుల శాతంలోకి మార్చి కనీస అర్హత ప్రమాణాలను అంచనా వేయడం జరుగుతుంది.

   మరియు

   సంబంధిత విషయం (సబ్జక్టులో)లో అభ్యర్థి ఏదేని జాతీయ స్థాయి సంస్థ అంటే యుజిసి, సిఎస్ఐఆర్, ఐసిఏఆర్, ఐసిఎంఆర్ డిబిటి (UGC, CSIR, ICAR, ICMR, DBT) వంటివి నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష ద్వారా పరిశోధన ఫెలోషిప్ పొంది ఉండాలి. లేదా సంబంధిత అధికారుల అనుమతి పొందిన టీచర్ ఫెలోషిప్ అభ్యర్థులైనా అయి ఉండాలి.

   లేదా

1.2. సంబంధిత విషయంలో యుజిసి నెట్ /సిఎస్ఐఆర్ నెట్ /సెట్–టిఎస్/ఎపి/జెస్ట్/గేట్/జిపిఏటి పరీక్షలో కృతార్థులై ఉండాలి.

లేదా

1.3. రెగ్యులర్ విధానంలో సంబంధిత విషయంలో ఎం.ఫిల్ డిగ్రీ పొంది ఉండాలి.

2.1–2–4 నియమాల్లో చెప్పిన అర్హతలు ఒకటి లేదా అంతకన్న ఎక్కువగా కలిగిన అభ్యర్థికి పిహెచ్.డి కోర్సులో ప్రవేశం లభిస్తుందని హామీ లేదు. సంబంధిత శాఖలోని పరిశోధన పర్యవేక్షకుల వద్ద ఉన్న ఖాళీలను బట్టి, అభ్యర్థుల విద్యాత్మక రికార్డును బట్టి, పిహెచ్.డి ప్రవేశాలకు జరిగే మౌఖిక పరీక్షలో అభ్యర్థి కనబరిచే ప్రతిభను బట్టి ఇది నిర్ధారితమవుతుంది.

1.4. విదేశీ విద్యార్థికి ప్రవేశార్హత. విదేశాలలో పిజి కోర్సు చేసిన విద్యార్థి /భారతదేశంలోని విశ్వవిద్యాలయంలో పిజి చేసిన విద్యార్థికి పిహెచ్.డి ప్రవేశార్హతను పిజిలో విద్యార్థి చదివిన పాఠ్యప్రణాళిక, దానిలోని విషయాన్ని బట్టి సంబంధిత సబ్జెక్టుకు చెందిన పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ నిర్ణయిస్తుంది.

తరువాత అతడు/ఆమె సంబంధిత విభాగంలోని డీన్ కు సమగ్రమైన పరిశోధన ప్రతిపాదనతో పాటుగా దరఖాస్తును సమర్పించాలి. విశ్వవిద్యాల విదేశీ సంబంధాల అధికారి అనుమతించిన తర్వాత పిహెచ్.డి కోర్సులో ప్రవేశం లభిస్తుంది. 2.2. నుంచి 2.4 నియమాలలో పేర్కొన్న పరీక్షను విదేశీ విద్యార్థులు పాసవనవసరం లేదు.

## 2. పిహెచ్.డి ప్రవేశాలు:

2.1. పిహెచ్.డి కోర్సులకు విశ్వవిద్యాలయం దరశాస్తులు ఆహ్వానించినపుడు అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు పత్రంతో పాటుగా నిర్దేశిత ఫీజును చెల్లించి దరఖాస్తు సమర్పించాలి. ఖాళీలనుబట్టి డిపార్ట్ మెంటల్ రిసెర్చ్ కమిటీ అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించి పిహెచ్.డి మౌఖిక పరీక్షకు అభ్యర్థులను పిలుస్తుంది.

2.2. పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ. పిహెచ్.డి కోర్సులోకి అభ్యర్థులను ఎంపిక చేయడానికి ప్రతి సబ్జెక్టులోను అభ్యర్థులను ఎంపిక చేయడానికి ప్రతి సబ్జెక్టులోను ''పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ'' ఉంటుంది. సంబంధిత సబ్జెక్టుకు చెందిన పీఠాధిపతి ఛైర్ పర్సన్ గా వ్యవహరిస్తారు.

శాఖాధిపతి, బిఓఎస్ ఛైర్ పర్సన్, శాఖలోని ముగ్గురు సీనియర్ పిహెచ్.డి పర్యవేక్షకులు సభ్యులుగా ఉంటారు. ఒకవేళ సంబంధిత శాఖలో గుర్తింపు పొందిన పర్యవేక్షకులు లేని పక్షంలో పర్యవేక్షకులుగా గుర్తింపు పొందిన వారిని అనుబంధ సబ్జక్టు నుంచి గాని బయటి విషయ నిపుణుల నుంచి గాని పీఠాధిపతి చేర్చవచ్చు. విశ్వవిద్యాలయాలు పై విధంగా కాకుండా స్వంతంగా పిహెచ్.డి ప్రవేశా కమిటీ నియమించుకొని నియమనిబంధనలు ఏర్పరచుకోవచ్చు.

2.3. పిహెచ్.డి కోర్సు ప్రవేశం/రిజిస్ట్రేషన్ కింద పేర్కొన్న రెండు రకాలుగా జరుగుతుంది.

2.3.1. **మొదటి రకం** (రిసెర్చ్ ఫెలోషిప్ పొందినవారు)

మొదటి రకానికి చెందిన అభ్యర్థులు – జాతీయస్థాయి పరీక్షలో అంటే యుజిసి, సిఎస్ఐఆర్, ఐసిఎఆర్, ఐసిఎంఆర్,డిబిటి మొదలగు సంస్థలు నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో రిసెర్చ్ ఫెలోషిప్ పొంది ఉండాలి. లేదా టీచర్ ఫెలోషిప్ ఉన్న అభ్యర్థులైతే సంబంధిత అధికారుల అనుమతి పొంది ఉండాలి ఈ అభ్యర్థులకు నేరుగా పిహెచ్.డి కోర్సులో ప్రవేశం కల్పిస్తారు.

ఈ అభ్యర్థులను పిహెచ్.డి కోర్సులో చేర్చుకునే విధానం.

ఎ) మొదటి రకానికి చెందిన అభ్యర్థులకు పిహెచ్.డి కోర్సులో ప్రవేశం కల్పించడానికి సబంధిత పీఠాధిపతి ఒక విద్యా సంవత్సరంలో రెండు సార్లు ప్రకటన ఇస్తారు.

బి) రిసెర్చ్ ఫెలోషిప్ ఉన్న అభ్యర్థి తన దరఖాస్తును పూర్తిచేసి, సమగ్రమైన పరిశోధన ప్రతిపాదనతో పాటుగా సంబంధిత పీఠాధిపతికి సమర్పించాలి.

సి) అటువంటి అభ్యర్థులకు పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థి ప్రతిభకు సంతృప్తి చెందినపుడు కమిటీ అతడు/ఆమెకు పరిశోధన పర్యవేక్షకుడిని నియమిస్తుంది. ఫెలోషిప్ ఉన్నవారికన్న ఖాళీలు తక్కువ ఉంటే, అర్హమైన పిజి పరీక్షలో వచ్చిన మార్కుల శాతాన్ని బట్టి మెరిట్ జాబితా తయారు చేస్తారు.

డి) పీఠాధిపతి సంబంధిత శాఖలతో సంప్రదించి పరిశోధన పర్యవేక్షకులకు అభ్యర్థులను కేటాయిస్తారు.

ఇ) అభ్యర్థులు ఒక సెమెస్టర్ పిహెచ్.డి కోర్సు వర్క్ చేయాలి. దీనిలో సిద్ధాంతం (థీయరీ) పేపర్లు రెండు ఉంటాయి. ఈ రెంటిలోను అభ్యర్థి ఉత్తీర్ణుడవ్వాలి.

ఎఫ్) మొదటి రకానికి చెందిన పిహెచ్.డి కోర్సులో చేరిన అభ్యర్థులు పూర్తికాలిక పరిశోధక విద్యార్థులుగా ఉండాలి.

(చూడండి-పూర్తికాలిక, పాక్షిక పరిశోధక విద్యార్థులకు సంబంధించిన నియమాలు-5)

**2.3.2. రెండవరకం అభ్యర్థులు:**

యుజిసి-నెట్/సిఎస్ఐఆర్-నెట్/సెట్-టిఎస్/ఏపి/జెస్ట్/గేట్/జిపిఏటి పరీక్షలలో సంబంధిత విషయాలలో అర్హులైనవారు లేదా సంబంధిత విషయంలో రెగ్యులర్ పద్ధతిలో ఎం.ఫిల్ డిగ్రీ పొందినవారు రెండవరకం అభ్యర్థులు.

ఈ అభ్యర్థులకు పిహెచ్.డి కోర్సులో ప్రవేశం లభించే విధానం.

ఎ) విశ్వవద్యాలయం రెండవరకం అభ్యర్థులు పిహెచ్.డి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనమని ప్రకటన జారీ చేస్తుంది. పీఠాధిపతి సంబంధిత శాఖకు దరఖాస్తులను పంపి అభ్యర్థి అర్హతలను పరిశీలింపజేస్తారు. అర్హులైన అభ్యర్థులను పిహెచ్.డి ప్రవేశ కమిటీ మౌఖిక పరీక్షకు పిలుస్తుంది.

బి) ఈ మౌఖిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమగ్రమైన పరిశోధన ప్రతిపాదన సమర్పించాలి.

సి) ప్రతి అభ్యర్థిని పరిశోధన ప్రతిపాదనకు సంబంధించి, సంబంధిత విషయంలో పరిజ్ఞానానికి సంబంధించి ప్రశ్నలు వేసి పరీక్షిస్తారు. అభ్యర్థి సంతృప్తికరంగా సమాధాన మిస్తే, ఎంపిక అయిన పక్షంలో అభ్యర్థికి పరిశోధన పర్యవేక్షకుడిని కేటాయించవలసిందిగా కమిటీ సిఫారసు చేస్తుంది.

2.3.3. రెండవరకం అభ్యర్థుల ప్రవేశ అర్హతా ప్రమాణాలు. విద్యాత్మక ప్రతిభకు, పోటీ పరీక్షలకు, మౌఖిక పరీక్షలలో కనబరిచిన ప్రతిభకు మొత్తం కలిపి 50 మార్కులు. వాటి విభజన కింద విధంగా ఉంటుంది.

పిజిస్థాయిలో విద్యాత్మక ప్రతిభ (గరిష్ఠ మార్కులు 10)

70% ఆపైన 10

60% - 70 % కన్న తక్కువ 08

50% - 60 % కన్న తక్కువ 06

పోటీ పరీక్షలు (గరిష్ఠ 25 మార్కులు)

యుజిసి-నెట్/సిఎస్ఐఆర్-నెట్/గేట్/జిపిఏటి : 25 మార్కులు

సెట్–టిఎస్/ఏపి/జెస్ట్/ఎం.ఫిల్ : 20 మార్కులు

(ఎం.ఫిల్ ను రెగ్యులర్ పద్ధతిలో చేసి ఉండాలి)

ఒకవేళ అభ్యర్ధి గనుక ఒక పరీక్షలోకన్న ఎక్కువ పరీక్ష్లలో అర్హత సాధించిన పక్షంలో గరిష్ఠ మార్కులున్న పరీక్షను మార్కులు వేయడానికి గ్రహించడం జరుగుతుంది.

పరిశోధన అనుభవం: (గరిష మార్కులు 10)

ప్రాజెక్టు ఫెలో : ఒక ఏడాది అనుభవానికి 03 మార్కులు
(ప్రాయోజిత పరిశోధన ప్రాజెక్టులు)
పరిశోధనాత్మక ప్రచురణలు : ఒక్కో పత్రానికి 01 మార్కు
(దరఖాస్తు చేసే చివరి తేదీ నాటికి)
(పరిశోధనాత్మక ప్రచురణలు యుజిసి గుర్తింపు పొందిన ఐఎస్ఎస్ఎన్ /ఐఎస్ బిఎన్ నంబర్లున్న జర్నల్స్ లోనివై ఉండాలి)

**గమనిక:** పొందిన మొత్తం మార్కులు సమానంగా ఉంటే అర్హతా పరీక్షలో అత్యధిక శాతం మార్కులు వచ్చిన అభ్యర్ధికి ప్రవేశం లభిస్తుంది. అప్పుడు కూడా ప్రతిష్టంభన ఏర్పడితే వయసులో ఎవరు పెద్దవారైతే వారికి ప్రవేశం లభిస్తుంది.

## 2.4. పిహెచ్.డి ప్రవేశానికి ఇతర నియమాలు:

ఎ) ఆ ఏడాదిలో ప్రతి సబ్జక్టుకు పిహెచ్.డి ప్రవేశానికి మొత్తం ఖాళీలను పీఠాధిపతి ప్రకటిస్తారు. మొదటి రకం కింద పిహెచ్.డి ప్రవేశాలు పూర్తిగానే మిగిలిన సీట్లను రెండవరకం అభ్యర్ధులతో పైన తెలిపిన పద్ధతిలో సీట్లు నింపుతారు.

బి) రెండవరకం విద్యార్ధులకు తెలంగా రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నియమాల ప్రకారం పిహెచ్.డి కోర్సులో ప్రవేశం కల్పించడం జరుగుతుంది. రిజర్వేషను కోసం శాఖను ఒక యూనిట్ గా గ్రహిస్తారు.

సి) పిహెచ్.డి కోర్సులో చేరిన రెండవరకం అభ్యర్ధులు పూర్తికాలిక లేదా అంశకాలిక పరిశోధక విద్యార్ధులుగా ఉండవచ్చు.

(పూర్తికాలిక, అంశకాలిక పరిశోధక విద్యార్ధులకు సంబంధించిన నియమాలను నియమం–5లో చూడవచ్చు).

## 2.5. వృత్తి నిపుణలు, విదేశీ స్కాలర్ల విద్యార్ధుల పిహెచ్.డి ప్రవేశాలు:

ఎ) విదేశీ విద్యార్థులు: విశ్వవిద్యాలయ విదేశీ సంబంధాల అధికారి (UFR) లేదా విశ్వవిద్యాలయంలో ఇటువంటి వ్యవహారాలు చేసే అధికారి మరియు సంబంధిత డిపార్ట్మెంటల్ రిసెర్చ్ కమిటీ చేసిన సిఫారసులను ఆధారం చేసికొని ఇద్దరు అర్హులైన విదేశీ విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారు. వీటిని ఒక్కో పర్యవేక్షకుడిని సూపర్ న్యూమరరీ పద్ధతిలో కేటాయిస్తారు.

బి) కార్పొరేట్/పారిశ్రామిక నిపుణులు ఇతర అధికారులు మొదలగు వారు:

ప్రభుత్వం /కార్పొరేటు/పరిశ్రమలు మరియు విశ్వవిద్యాలయం మధ్య సహకారం పెంపొందించే ఉద్దేశంతో కింద పేర్కొన్న వర్గాల నుంచి ఒక్క అర్హుడైన అభ్యర్థిని ప్రతి పర్యవేక్షకుడికి సూపర్ న్యూమరరీ పద్ధతిలో కేటాయిస్తారు.

1. జాయింట్ సెక్రటరీ హోదాకు తగ్గని ప్రభుత్వ ఉద్యోగులు

2. జాతీయస్థాయి శాస్త్రీయ సంస్థలలోని సైంటిస్ట్-ఎఫ్ కన్న తక్కువ ర్యాంకులో లేని సైంటిస్టులు/పరిశోధకులు.

3. జాతీయ / రాష్ట్ర స్థాయి ప్రముఖ ప్రభుత్వరంగ సంస్థలలో జనరల్ మేనేజర్ ర్యాంకుకు తక్కువకాని వృత్తినిపుణులు.

4. సర్వీసులు ఉన్న రక్షణ సిబ్బంది వింగ్ కమాండర్ /కెప్టెన్ (నేవీ)/కల్నల్ స్థాయి ర్యాంకుకు తగ్గని వారు.

5. టర్నోవరు రూ.100 కోట్లకు తగ్గని ప్రయివేటు సంస్థలలో పనిచేస్తున్న వైస్ ప్రెసిడెంట్ హోదాకు తగ్గని వారు.

6. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హోదాలో పనిచేస్తున్న న్యాయమూర్తులు.

ఈ అభ్యర్థులు సంబంధిత విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు ఫీజులను చెల్లించవలసివుంటుంది.

Departmental Research Committee నిర్ణయం మేరకు ఈ అభ్యర్థి పీఠాధిపతి, సంబంధిత బోధన సిబ్బంది నియమ నిబంధనల మేరకు అడ్మిషన్ కు సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించవలసివుంటుంది.

2.2. to 2.4 నిబంధనల మేరకు రెండు కేటగిరిల అభ్యర్థులకు ఎటువంటి అర్హత పరీక్షలు అవసరం లేదు.

## 3. పర్యవేక్షకులకు పరిశోధకుల కేటాయింపు:

4.1 విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు పూర్తి కాలిక బోధన సిబ్బంది మాత్రమే పర్యవేక్షకులుగా గుర్తింపు ఇవ్వడం జరుగుతంది. External Supervisor ను అనుమతిలేదు. ఉమ్మడి పర్యవేక్షకులను అనుమతించేటప్పుడు సంబంధిత విషయంలో గానీ, ఇతర శాఖలలో గానీ, అదే విశ్వవిద్యాలయం లేదా ఇతర విశ్వవిద్యాలయం గానీ /సంస్థలు పర్యవేక్షకుల అనుమతితో తీసుకోవలసివుంటుంది.

4.2 పర్యవేక్షకుల వద్ద పరిశోధకులను కేటాయించే విషయంలో సంబంధిత శాఖ సిఫారసు మేరకు పరిశోధకుల సంఖ్యను బట్టి విషయ నిపుణులైన పర్యవేక్షకులు మరియు పరిశోధకుల అభ్యర్ధన మేరకు మౌఖిక పరీక్ష తదుపరి పర్యవేక్షకులను నియమించడం జరుగుతుంది.

4.3. ఒక పర్యవేక్షకులు /Co-Supervisor ప్రొఫెసర్ అయినట్లయితే వారికి ఎనిమిది (8) మంది పిహెచ్.డి పరిశోధకులను మాత్రమే కేటాయించవలసివుంది. అసోసియేట్ ప్రొఫెసర్ హోదాలో పర్యవేక్షకులుగా ఉన్న వారికి అరుగురు (6)ని పిహెచ్.డి పరిశోధకులను మాత్రమే కేటాయించవలసివుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో పర్యవేక్షకులుగా ఉన్న వారికి నలుగురు (4)ని పిహెచ్.డి పరిశోధకులను మాత్రమే కేటాయించవలసివుంది.

4.4. సూపర్ న్యూమరరీ కోటాలో రీసర్చ్ స్కాలర్ ను నిబంధన 3.5 మేరకు ఒక పర్యవేక్షకుడికి అదనపు సీటు మాత్రమే ఉంటుంది.

4.5. ఒక విద్య సంవత్సరంలో పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ ఒక పర్యవేక్షకునికి వారికి కేటాయించే పరిశోధకుల సంఖ్యలో సగంకంటే ఎక్కువ మందిని నియమించరాదు.

4.6. పర్యవేక్షకులకు కేటాయించిన అభ్యర్థి వారి బంధువు కాకుండా పిహెచ్.డి ప్రవేశ కమిటీ చూసుకోవాలి.

4.7. పర్యవేక్షకుల వద్ద ఏవరైనా విద్యార్థి పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం సమర్పించినపుడు గానీ లేదా పిహెచ్.డి. విద్యార్థి నమోదు రద్దు అయినపుడు గానీ మాత్రమే పర్యవేక్షకుల వద్ద ఖాళీ ఏర్పడినట్లుగా భావించాలి.

4.8. **పర్యవేక్షకుల మార్పు:**

4.8.1. సాధరణంగా ఒకసారి కేటాయించి అంగీకారం పొందిన పర్యవేక్షకుల /ఉమ్మడి పర్యవేక్షకుల మార్పు ఉండదు. అయిన్పటి అసాధరణ పరిస్థితిలో అనగా అనుమతించిన పర్యవేక్షకులు /ఉమ్మడి పర్యవేక్షకులు మరణిస్తే, లేదా అనారోగ్య కారణాల వల్ల గానీ ఇతర దేశఆలకు వెళ్లడం వల్ల గానీ 6 మాసాలకు మించి అందుబాటులో లేకపోతే వాస్తవాలు నిర్ధారించుకున్న తర్వాత పర్యవేక్షకుల/ఉమ్మడి పర్యవేక్షకుల మార్పుకు పీఠాధిపతి అనుమతించవచ్చు. ఈ విధమైన పర్యవేక్షకుల/ఉమ్మడి పర్యవేక్షకుల మార్పు ఒక్కసారి మాత్రమే అనుమతించడం జరుగుతుంది.

పర్యవేక్షకుల/ఉమ్మడి పర్యవేక్షకుల మార్పుకు సంబంధించిన వినతులు అభ్యర్థి నుంచి తగిన రుజువులతో రావలసి ఉంటుంది. అభ్యర్థి కొత్త పర్యవేక్షకుని వద్ద ఒక సంవత్సరం కాలంపాటు పరిశోధన చేసిన తదుపరి మాత్రమే సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించవలసివుంటుంది.

4.8.2. విశ్వవిద్యాలయం/సంస్థలలో పరిశోధన పర్యవేక్షకులు పదవీ విరమణ పొందడం గానీ లేదా వదిలి వెళ్ళడం జరిగినప్పుడు వారికి కేటాయించిన అభ్యర్థులకు వారే పర్యవేక్షణ చేయడానికి అనుమతించబడుతుంది.

4.9. **పదవీ విరమణ పొందిన పర్యవేక్షకులు:** విశ్వవిద్యాలయం నుండి పదవీ విరమణ పొందుతున్న వారు సర్వీసులో చేపట్టిన రీసర్చ్ ప్రాజెక్టును చేయడానికి పిహెచ్.డి. అభ్యర్థులకు పదవీ విరమణ పొందిన అయిదు (5) సంవత్సరాల వరకు పర్యవేక్షణ చేయడానికి అనుమతించడం అయింది. పదవీ విరమణ పొందే పర్యవేక్షకుల వద్ద ఆ సమయానికి నలుగురు(4) అభ్యర్థుల కంటే ఎక్కువ మంది ఉండరాదు.

5. కేటాగిరిల వారిగా పిహెచ్.డి పరిశోధకులు:

5.1 పూర్తికాలిక పిహెచ్.డి పరిశోధకులు:

ఎ) పూర్తికాలంగా నమోదు చేసుకున్న పిహెచ్.డి. పరిశోధక విద్యార్థులు కోర్సు కాలవ్యవధి మొత్తం పూర్తికాలం పరిశోధన చేయ్యవలసివుంలుంది. కేటగిరి-1 అభ్యర్థులు పిహెచ్.డి ప్రొగ్రాంలో ప్రవేశం పొందుతారో వారు తప్పనిసరిగా పూర్తికాలిక పరిశోధకులు మాత్రమే పని చేయవలసివుంటుంది.

బి) పిహెచ్.డి. కోర్సులో పూర్తికాలిక పరిశోధకులు ప్రవేశం పొందిన నాటి నుండి కాల పరిమితి మూడు (3) సంవత్సరాలు. పీఠాధిపతి, సంబంధిత సిబ్బంది ఆమోదం మేరకు కోర్సు వర్కుతో కలిపి అయిదు (5) సంవత్సరాలకు మించరాదు.

సి) పూర్తికాలిక విద్యార్థి కోర్సు కాలపరిమితిలో ఎలాంటి ఉద్యోగం చేపట్టకూడదు. అయితే పరిశోధన కన్సల్ టెన్సీ పథకంలో పనిచేస్తే ఉద్యోగంగా పరిగణించబడదు.

డి) పూర్తికాలిక విద్యార్థిగా చేరుతున్న ఉద్యోగి పిహెచ్.డి. లో నమోదు చేసుకుంటున్న తరుణంలోనే పిహెచ్.డి. కోర్సు కాలపరిమితి పరియంతం సెలవు మంజూరు చేస్తున్నట్లు యజమాని నుంచి లేఖను సమర్పించవలసివుంటుంది.

ఇ) పూర్తికాలిక విద్యార్థులకు బోజనంతో సహా వసతి హాస్టల్ లో ఉన్న ఖాళీలను బట్టి గరిష్టంగా 5 సంవత్సరాలు మాత్రమే సమకూర్చడం జరుగుతుంది. దీనికి కూడా ప్రతి 6 మాసాలకు ఒకసారి విద్యార్థి ప్రగతి సంతృప్తికరంగా ఉన్నదని పర్యవేక్షకుల నుంచి, పీఠాధిపతి నుంచి నివేదికను చీఫ్ వార్డెన్ కు సమర్పించవలసివుంటుంది.

5.2. అంశకాలిక పిహెచ్.డి. పరిశోధకులు:

ఎ) పిహెచ్.డి. ప్రవేశానికి అర్హత పొంది పూర్తికాలిక పరిశోధకులు కానివారిని అంశకాలిక పరిశోధకులుగా పరిగణించడం జరుగుతుంది.

బి) అంశకాలిక పరిశోధకులకు పీఠాధిపతి అనుమతి పత్రాన్ని పొంది ప్రవేశం పొందిన రోజు నుంచి కాలపరిమితి 5 సంవత్సరాలు.

సి) అంశకాలిక పరిశోధకులు పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం తీసుకుంటున్నప్పుడే తమ యజమాని నుండి అనుమతి పత్రాన్ని సమర్పించవలసివుంటుంది.

డి) అంశకాలిక పరిశోధకులు ప్రవేశం తీసుకుంటున్నప్పుడే తప్పనిసరిగా పిహెచ్.డి. కోర్సులో తరగతులకు హాజరవడానికి వీలుగా కనీసం 6 మాసాల పాటు సెలవు తీసుకుంటున్నట్లుగా తమ అంగీకార పత్రాన్ని సెలవు మంజూరు చేస్తున్నట్లు యజమాని నుండి అనుమతి పత్రాన్ని కూడా సమర్పించవలసివుంటుంది.

ఇ) అంశాకాలిక పరిశోధకులకు హాస్టల్ వసతి ఉండదు.

ఎఫ్) ఏ అభ్యర్థి అయిన పూర్తికాలిక నుంచి అంశకాలికానికి కాని లేదా అంశకాలిక నుంచి పూర్తికాలికానికి కాని తగిన కారణం ఉన్నప్పుడు పీఠాధిపతి అనుమతితో మార్చుకోవచ్చు. ఏ అభ్యర్థి అయిన అలా మారిన వారికి హాస్టల్ సౌకర్యం ఉండదు.

జి) పిహెచ్.డి.లో పూర్తికాలికంగా గానీ, అంశకాలికంగా గానీ చేరిన అభ్యర్థి కాల పరిమితిలోగా ఈ విశ్వవిద్యాలయం నుంచి గానీ మరే ఇతర విశ్వవిద్యాలయం నుంచి గానీ ఏ విధమైన రెగ్యులర్/దూర విద్య డిగ్రీ కోర్సులో చేరకూడదు. అలా చేరిన పక్షంలో పిహెచ్.డి. ప్రవేశం రద్దు అవుతుంది.

6. పిహెచ్.డి. కోర్సు వర్క్, ప్రీ-పిహెచ్.డి పరీక్ష

6.1 పిహెచ్.డి. లో నమోదు చేసుకున్న కేటగిరి-1, 2లలో పూర్తికాలిక మరియు అంశకాలిక అభ్యర్థులు తమ తమ శాఖలలో ఒక సెమిస్టర్ తరగతులకు హాజరుకావలసివుంటుంది. అయితే రెగ్యులర్ పద్ధతిలో ఎం.ఫిల్ డిగ్రీ పొందిన విద్యార్థులు సంబంధిత సబ్జెక్టులో ఎం.ఫిల్. కోర్సులో భాగంగా కోర్సు వర్క్ చేసిన పక్షంలో పిహెచ్.డి. కోర్సు వర్క్ నుంచి మినహాయింపుకు అర్హులు.

6.2 పిహెచ్.డి. కోర్సు వర్క్ లో రెండు పరిశోధన సిద్ధాంతానికి సంబంధించిన రెండు పేపర్లు ఒక్కొక్క పేపరుకు 60 గంటలు బోధన ఉంటుంది.

పేపర్-1. పరిశోధన పద్ధతులు (4 క్రెడిట్స్): శాఖలోని విద్యార్థులందిరికి ఒకే విధంగా ఉంటుంది. ఈ పేపర్ కు చెందిన పాఠ్యప్రణాళిక పరిశోధన పద్ధతులు, కంప్యూటర్ అప్లికేషన్స్, పరిశోధన నైపుణ్యాలకు సంబంధించి ఉంటుంది.

పేపర్-2. పరిశోధనాంశం అధ్యయనం (4 క్రెడిట్స్): ఈ పాఠ్య ప్రణాళికలో అయా ప్రత్యేక పరిశోధనాంశాలకు సంబంధించిన సమకాలీన భవనలు, ధోరణలు, విస్తృత అధ్యయనం ఉంటుంది. ఈ విస్తృత అధ్యయనం 5 ప్రత్యేక అంశాలకు పరిమితమైవుంటుంది.

అభ్యర్థి పై రెండు పేపర్లలో పరీక్ష రాసి ఉత్తీర్ణత పొందవలసివుంటుంది.

6.3 అంశకాలిక /పూర్తికాలిక అభ్యర్థులకు కనీసం 75% హాజరు ఉంటేనే ప్రీ-పిహెచ్.డి. పరీక్ష రాయడానికి అర్హులు.

6.4 విశ్వవిద్యాలయంలోని అన్ని శాఖలకు కోర్సు వర్క్, పాఠ్య ప్రణాళిక, ప్రశ్న పత్రాల నమూనా ఒకే విధంగా ఉంటుంది.

6.5 ప్రీ-పిహెచ్.డి. పరీక్షలు తెలుగులో /ఇంగ్లీషులో/సంస్కృతంలో రాయవచ్చు.

6.6 ప్రీ-పిహెచ్.డి. పరీక్షలను మరియు మూల్యాంకనాన్ని విశ్వవిద్యాలయంలో పిజి కోర్సుల పరీక్ష మరియు మూల్యాంకనంలాగానే నిర్వహించవలసివుంటుంది.

6.7 వరుసగా రెండు సార్లు నిర్వహించిన ప్రీ-పిహెచ్.డి. పరీక్షలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థి పిహెచ్.డి. ప్రవేశం రద్దు అవుతుంది. విద్యార్థి పిహెచ్.డి.లో ప్రవేశం పొందిన తర్వాత విశ్వవిద్యాలయం నిర్వహించిన మొదటి, రెండవ ప్రీ-పిహెచ్.డి. పరీక్షలకు ఫీజు చెల్లించకపోయినా లేదా పరీక్ష రాయకపోయినా పిహెచ్.డి. అడ్మిషన్ రద్దు అవుతుంది.

7. **ప్రగతి నివేదిక:**

7.1 కోర్స్ వర్క్, ప్రీ-పిహెచ్.డి. పరీక్ష ముగిసిన తర్వాత ప్రతి విద్యార్థి ఆరు మాసాలకు ఒకసారి ప్రగతి నివేదికను పర్యవేక్షకులు, శాఖాధిపతి ద్వారా పీఠాధిపతికి సమర్పించవలసివుంటుంది. ఈ నివేదికలో పూర్వ పరిశోధనల సమీక్ష, సేకరించిన దత్తాంశం, శోధన నైపుణ్యాలు, పరిశోధన ప్రగతి, పరిశోధనాంశంపై జరిపిన చర్చలు, నూతన ఆవిష్కరణలు పొందుపరచాలి.

7.2 అభ్యర్థి వరుస రెండు అర్ధ సంవత్సర ప్రగతి నివేదికలు సమర్పించని పక్షంలో లేదా అభ్యర్థి చూపిన ప్రగతి సంతృప్తికరముగా లేని పక్షంలో పర్యవేక్షకుడిని సంప్రదించి ప్రవేశాన్ని రద్దు చేయడానికి పరిశోధన కమిటీ పీఠాధిపతికి సిఫారసు చేయవలసివుంటుంది.

**8. పరిశోధన సదస్సు:**

పిహెచ్.డి. కోర్సు కాలపరిమితిలోగా శాఖ నిర్వహించే మూడు పరిశోధనా సదస్సులలో అభ్యర్థి తన పరిశోధనకు సంబంధించి మూడు పత్రాలను సమర్పించవలసివుంటుంది. మొదటి సదస్సు ప్రీ-పిహెచ్.డి. పరీక్ష జరిగిన సంవత్సరంలోగా ఉంటుంది. మొదటి సదస్సును ''పరిశోధనా రూపకల్పన'' సదస్సుగా వ్యవహరిస్తారు. ఇందులో విద్యార్థి తన పూర్వపరిశోధన సమీక్ష, పరిశోధన ప్రణాళికకు సంబంధించి పత్ర సమర్పణ చేయవలసివుంటుంది. రెండవ సదస్సు ''పరిశోధన ప్రగతి'' సదస్సుగా అభ్యర్థి తన పరిశోధనలో ప్రగతికి సంబంధించి పత్ర సమర్పణ చేయవలసివుంటుంది. చివరి సదస్సు (మూడవ సదస్సు) ''సిద్ధాంత వ్యాస సమర్పణ పూర్వ

సదస్సు'' ఇందులో తన సిద్ధాంత వ్యాసాన్ని సమగ్రంగా వివరించి శ్రోతల స్పందనలు, వ్యాఖ్యానాలు, సూచనలు స్వీకరించి వీనిని సిద్ధాంత వ్యాసం తుది ప్రతిలో చేర్చవలసివుంటుంది. ఈ సదస్సు సమయానికి పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం ముసాయిదా ప్రతి సిద్ధంగా ఉండాలి. ఈ సదస్సు సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి మూడు మాసాల ముందు ఉంటుంది. ఈ సదస్సు నిర్వహణను శాఖాధిపతి /పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షులు /పర్యవేక్షకులు ధ్రువీకరించవలసి వుంటుంది. ఈ మూడు సెమినార్ల ధ్రువీకరణ పత్రాలను సిద్ధాంత వ్యాసం సమర్పించేటప్పుడు దరఖాస్తుతో జతపరచాలి. ఒక్కొక్క సెమినార్ కి మధ్య ఆరు (6) నెలల గడువు తప్పనిసరిగా ఉండాలి.

9. **పరిశోధనాంశం, సిద్ధాంత వ్యాసం శీర్షికల సవరణ:**

9.1 అభ్యర్థి ప్రవేశం తీసుకున్న తర్వాత పరిశోధనాంశం మార్చుకోవడానికి పీఠాధిపతి /కేంద్రాధిపతి అనుమతించవచ్చు. విద్యార్థి అభ్యర్థనను పర్యవేక్షకులు, పరిశోధన కమిటీ సిఫారసు చేయవలసివుంటుంది. అయితే ఇటువంటి సవరణ ఒకసారి మాత్రమే అనుమతించడం జరుగుతుంది. ''పరిశోధన ప్రగతి సదస్సు'' కంటే ముందుగా పరిశోధనాంశం సవరణ చేయవలసి వుంటుంది.

9.2 పరిశోధనాంశం సవరణకు నిర్ధారిత రుసుమును చెల్లించవలసివుంటుంది.

10. **కాలపరిమితి పొడగింపు:**

10.1 పూర్తికాలిక /అంశకాలిక పిహెచ్.డి. కోర్సు కాలపరిమితి మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఒక్కొక్క సంవత్సరం చొప్పున రెండు పొడిగింపుల (రెండు సంవత్సరాలు) వరకు అవకాశం ఉంటుంది. ఏ అభ్యర్థి అయిన కాలపరిమితి పొడిగింపునకు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కోరవలసివుంటుంది. ఇందుకోసం ఆ విద్యార్థి నిరంతర పరిశోధనలో నిమగ్నమై ఉన్నారని, అతని పరిశోధన ప్రగతి సంతృప్తికరంగా ఉందని పర్యవేక్షకులు సిఫారసు చేయాలి. అంతేగాక గ్రంథాలయం, శాఖ /కేంద్రంలో, హాస్టల్ లో విద్యార్థికి బకాయిలు లేవని సంబంధిత అధికారులు ధ్రువీకరించాలి. ఒక్కొ సంవత్సరం పొడిగింపునకు విద్యార్థి నిర్ధారిత రుసుము చెల్లించాలి.

10.2 పొడిగింపును కొరుకునే విద్యార్థి లిఖితపూర్వకంగా తన అభ్యర్ధనను, అంతవరకు జరిగిన పరిశోధన ప్రగతి నివేదిక, నిర్ధారిత రుసుముతో సహా సమర్పించాలి. దీనిని పర్యవేక్షకులు, శాఖాధిపతి, పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షులు సిఫారసు చేయాలి. ఈ అభ్యర్ధన కాలపరిమితి ముగియడానికి రెండు నెలల ముందే సమర్పించాలి. లేని పక్షంలో అభ్యర్ధనను నిరాకరించడం జరుగుతుంది.

10.3 పూర్తికాలిక /అంశకాలిక పిహెచ్.డి. కోర్సు పూర్తి కాలపరిమితి అయిదు సంవత్సరాలు (3 ప్లస్ 2 పొడిగింపులు). గరిష్ఠ కాలపరిమితి 6 సంవత్సరాలు ముగిసిన తర్వాత విద్యార్థి పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం ఎట్టి పరిస్థితిలో ఆమోదించబడదు.

11. **కనిష్ఠంగా పరిశోధనా పత్రాల ప్రచురణ:**

పిహెచ్.డి.అభ్యర్థి సిద్ధాంత వ్యాసం సమర్పించే ముందు దానికి సంబంధించిన కనీసం రెండు పరిశోధన పత్రాలను గుర్తింపు పొందిన /ప్రామాణిక రీసర్చ్ జర్నల్స్ లో ప్రచురించవలసి వుంటుంది. ఈ పరిశోధన పత్రాలను సిద్ధాంత వ్యాసంలో అనుబంధంలో చేర్చవలసివుంటుంది.

12. **పిహెచ్.డి. ప్రవేశాల రద్దు/నమోదు:**

12.1 అభ్యర్థి ప్రవేశ ఉత్తర్వులో పేర్కొన్న షరతులన్నింటిని సకాలంలో సంతృప్తి పరచకపోతే పీఠాధిపతి వారి ప్రవేశాన్ని రద్దు చేయవచ్చు.

12.2. పర్యవేక్షకులు గానీ, శాఖాధిపతి గానీ ఈ క్రింద పేర్కొన్న కారణాల వల్ల సిఫారసు చేస్తే పీఠాధిపతి అభ్యర్థి ప్రవేశాన్ని రద్దు చేయవచ్చు.

ఎ) వరుసగా రెండు అర్ధ సంవత్సర ప్రగతి నివేదికల్లోనూ అభ్యర్థి పరిశోధనా ప్రగతి సంతృప్తికరంగా లేనప్పుడు లేదా అసలు వరుసగా రెండు నివేదికలు సమర్పించనప్పుడు.

బి) అభ్యర్థి తన పరిశోధనను నిలిపివేసినపుడు లేదా పీఠాధిపతి లిఖిత పూర్వక అనుమతిలేకుండా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నప్పుడు లేదా పీఠాధిపతి లిఖిత పూర్వక అనుమతిలేకుండా ఉద్యోగాన్ని చేపట్టినప్పుడు.

సి) అభ్యర్థి విశ్వవిద్యాలయం లోపలగానీ, వెలుపలగానీ అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లు రుజువుఅయితే విశ్వవిద్యాలయం వారి ప్రవేశాన్ని రద్దు చేయవచ్చు.

డి) అభ్యర్థి పరిశోధనలో అక్రమ పద్ధతులు, అన్యాయాలకు, గ్రంథచౌర్యానికి పాల్పడినట్లు తెలిసిన పక్షంలో, అప్పటికే అతని పరీక్ష ఫలితం ప్రకటింపబడినప్పటికి, పరీక్షల నియంత్రణాధికారి దాన్ని నిలిపివేయడం లేదా రద్దు చేయడం చేయవచ్చు.

13. **పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం సమర్పణ:**

ఎ) పూర్తి కాలిక పరిశోధకుడు ప్రవేశం పొందిన తర్వాత మూడు సంవత్సరాలకు, అంశకాలిక పరిశోధకుడు ప్రవేశం పొందిన నాలుగు సంవత్సరాలకు తమ సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి అర్హులు.

బి) నమోదు రద్దైన పూర్తికాలిక, అంశకాలిక అభ్యర్థులు సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి అర్హులు కారు. అయితే, స్టాండింగ్ కమిటీ మరియు అకడమిక్ సెనేట్ అనుమతించినట్లయితే సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి అర్హులు.

సి) పరీక్షల నియంత్రణాధికారికి సమర్పించే సమయంలో సంబంధిత సర్టిఫికెట్లను /నో–డ్యూస్ ధ్రువ పత్రాలను విశ్వవిద్యాలయ నియమనిబంధనల ప్రకారం సిద్ధాంత వ్యాసంతో పాటు అభ్యర్థి సమర్పించవలసివుంటుంది.

డి) పర్యవేక్షకులు సిద్ధాంత వ్యాస సారాంశాన్ని 6 ప్రతులు సమర్పించాలి. దీనితో పాటు 12 మంది నిపుణుల జాబితా (10 ప్రతులు)ను ''అతి రహస్యం'' అని రాసిన కవర్ పెట్టి పాఠ్యనిర్ణాయక

మండలి అధ్యక్షుడికి సిద్ధాంత వ్యాసం సమర్పణకు 3 నెలల ముందు సమర్పించాలి. పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షులు, మండలి సభ్యులతో చర్చించి వారి ఆమోదంతో నిపుణుల పేర్లను ఖరారు చేస్తారు. సూచించిన 12 మంది నిపుణులలో 9 మంది తెలంగాణ రాష్ట్ర ప్రాంతేతరలో ఉన్న విద్యా/పరిశోధన సంస్థల నుంచి ఉండాలి. ఒక్కొక్క సంస్థ నుంచి ఒకరి కంటే ఎక్కువ మంది సూచించరాదు. నిపుణుల పేర్లతో పాటు వారి పూర్తి చిరునామా, ఇ-మెయిల్ ఐ.డి., టెలిఫోన్ నెంబర్లను నిర్దేశిత ప్రొఫార్మాలో పొందుపర్చాలి.

ఇ) పాఠ్యనిర్ణాయక సంఘం అధ్యక్షుడు ఆమోదించిన 12 మంది నిపుణులున్న పేర్లను సిద్ధాంత వ్యాస సారాంశం 6 ప్రతులతో పాటు తదుపరి చర్య కోసం పరీక్షల నియంత్రణాధికారికి 15 రోజుల్లోగా పంపవలసివుంటుంది. ఈ నిపుణుల జాబితాలో ఈ విశ్వవిద్యాలయం పర్యవేక్షకులుగా గుర్తింపు పొందిన అధ్యపకులు గానీ, అభ్యర్థి బంధువులు గానీ ఉండకూడదు. నిపుణుల పేర్లు ఆమోదం పొందిన తర్వాత 6 నెలలోగా అభ్యర్థి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించనట్లయితే, ఆ జాబితా రద్దై మరొ కొత్త నిపుణుల జాబితాన్ని నియమించవలసివుంటుంది.

14. **పిహెచ్.డి.సిద్ధాంత వ్యాసం మూల్యాంకనం-ఆమోదం:**

ఎ) పరిశోధక విద్యార్థి సమర్పించిన పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని ఉపాధ్యక్షుల వారు ఎంపిక చేసిన ముగ్గురు పరీశీలకులకు (Examiners) పంపడం జరుగుతుంది.

బి) పరీక్షల నియంత్రణాధికారి పరీశీలకులకు (Examiners) తెలియజేస్తూ, సిద్ధాంత వ్యాస సారాంశాన్ని పంపి వారి అనుమతి మేరకు సిద్ధాంత వ్యాసాన్ని సంబంధిత నమూనాతో పరీశీలకులకు (Examiners) పంపడం జరుగుతుంది.

సి) పరీశీలకుల నుండి మూడు (3) రిపోర్టులు అందిన తదుపరి వైవా ఓసి జరిపడానికి, పిహెచ్.డి. డిగ్రీ అవార్డు చేయడానికి దిగువ పేర్కొన్న సూచనలు పాటించవలసివుంటుంది.

(i) ముగ్గురు నిపుణుల నివేదికల్లోనూ సిద్ధాంత వ్యాసాన్ని యథాతథంగా ఆమోదించవచ్చు అనే సిఫారసు ఉన్న పక్షంలో మౌఖిక పరీక్ష నిర్వహించవచ్చు.

(ii) ముగ్గురిలో ఒకరు లేదా ఇద్దరు సవరణలు సూచించిన పక్షంలో సవరణ చేసిన తర్వాత ఆ ముగ్గురికే మళ్లీ సిద్ధాంత వ్యాసం పంపవలసివుంటుంది.

(iii) ముగ్గురిలో ఒక నిపుణుడు తిరస్కరించిన పక్షంలో సిద్ధాంత వ్యాసాన్ని ఆమోదం పొందిన 12 మంది నిపుణుల్లో మరొకరికి పంపడం జరుగుతుంది. ఈ నిపుణుడు కూడా తిరస్కరిస్తే పిహెచ్.డి. డిగ్రీ, ప్రవేశం రెండు రద్దు అవుతుంది.

(iv) ఇద్దరు లేదా మొత్తం ముగ్గురు తిరస్కరించిన పక్షంలో పిహెచ్.డి. డిగ్రీ అభ్యర్థికి లభించదు. వారి పిహెచ్.డి. ప్రవేశం కూడా రద్దు అవుతుంది.

డి) సిద్ధాంత వ్యాసం సమర్పించిన నాటి నుంచి మూడు నెలలోగా ఏ నిపుణుడి నుంచి అయినా నివేదిక అందని పక్షంలో, సిద్ధాంత వ్యాసాన్ని అదే నిపుణుల జాబితాలోని మరొకరికి పంపడం

జరుగుతుంది.

ఇ) నిపుణుల స్వల్ప మార్పులను సూచించిన పక్షంలో, ఈ విషయాన్ని పరీక్షల నియంత్రణాధికారి మౌఖిక పరీక్షకు ముందే పర్యవేక్షకుడికి తెలియజేయాలి. ఈ సవరణలను సిద్ధాంత వ్యాసంలో చేర్చి, సవరించిన భాగాలను విడిగా పేర్కొని మౌఖిక పరీక్ష సమయంలో నిపుణులకు తెలియజేయవలసి వుంటుంది.

15. **పిహెచ్.డి. మౌఖిక పరీక్ష:**

15.1 ముగ్గురు నిపుణుల పిహెచ్.డి. అవార్డుకు సిఫారసు చేసిన మీదటే మౌఖిక పరీక్ష నిర్వహించబడుతుంది. పరీక్షల నియంత్రణాధికారి నిపుణుల సంఘంతో సంప్రదించి మౌఖిక పరీక్ష నిర్వహించవలసిందిగా పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షుడిని కోరుతారు.

15.2 పిహెచ్.డి. మౌఖిక పరీక్ష సంబంధిత శాఖలో నిపుణుల మండలి సమక్షంలో నిర్వహించ బడుతుంది. ఇందులో ఉండవల్సిన అయిదుగురు సభ్యులు.

(ఎ) పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడు

(బి) శాఖాధిపతి

(సి) అదే శాఖలో పనిచేస్తున్న ఇద్దరు గుర్తింపు పొందిన పర్యవేక్షకులు (పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు ఎంపిక చేసిన నలుగురిలో ఉపాధ్యక్షులు ఎంపిక చేసిన ఇద్దరు)

(డి) విద్యార్థి పరిశోధన పర్యవేక్షకులు. ఇతనే మౌఖిక పరీక్షకు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. విశ్వవిద్యాలయం నియమనిబంధనల మేరకు బోర్డ్ ఆఫ్ ఎగ్జామ్స్ నుండి ఒకరిని ఎంపిక చేయవచ్చు.

15.3 మౌఖిక పరీక్షల నిపుణుల మండలికి శాఖలో ఎవరు అర్హులు లేని పక్షంలో, బయటి నుండి ఒక నిపుణుడిని పిలిపించవచ్చు.

15.4 హౌఖిఖ పరీక్ష నిర్వహణకు నిపుణుల మండలిని ఏర్పరిచిన తర్వాత శాఖధిపతి రెండు సిద్ధాంత వ్యాస ప్రతులను తెప్పించి మౌఖిక పరీక్షకు ముందు చదవడానికి నిపుణులకు అందుబాటులో ఉంచాలి.

15.5 మౌఖిక పరీక్షకు శాఖలోని ఇతర పరిశోధకులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఈ విషయంలో ఆసక్తి ఉన్న ఇతరులు కూడా హాజరుకావచ్చు.

15.6 మౌఖిక పరీక్ష నిర్వహించే నిపుణుల మండలి, పిహెచ్.డి. డిగ్రీ ప్రధానం చేయవచ్చు లేదా తగినంత కారాణాలు చూపుతూ, మరొసారి మౌఖిక పరీక్ష నిర్వహించాలని కూడా సిఫారసు చేయవచ్చు. రెండో దఫా మౌఖిక పరీక్షను అదే నిపుణుల మండలి మొదటి మౌఖిక పరీక్ష జరిగిన తేది నుంచి మూడు నెలలకు ముందు కాకుండా ఆరు నెలల కంటే ఆలస్యం కాకుండా నిర్వహించవలసి వుంటుంది. సంబంధిత శాఖకు చెందిన పీఠాధిపతి ఈ రెండో పరీక్షలో పాల్గొని తన అభిప్రాయాలను నేరుగా ఉపాధ్యక్షులకు పంపుతారు.

16. **పిహెచ్.డి. ఫలితాల ప్రకటన**

16.1. మౌఖిక పరీక్ష ముగిసిన తర్వాత సిద్ధాంత వ్యాస నిపుణుల నివేదికలు, మౌఖిక పరీక్ష నిర్వాహకుల నివేదికలు కలిపి వెంటనే పరీక్షల నియంత్రణాధికారికి ''రహస్యం'' అని రాసిన కవరులో పంపాలి.

16.2 మౌఖిక పరీక్ష ముగిసి, అందులో ప్రస్తావించిన సవరణలు కూడ చేసిన తర్వాత, అభ్యర్థి రెండు బౌండు కాపీలు, 2 సి.డి. రూపంలో కాపీలు సమర్పించవలసివుంటుంది. ఈ బౌండు కాపీలు అందరికీ అందుబాటులో ఉండేలా విశ్వవిద్యాలయం సాధారణ గ్రంథాలయంలో ఒక ప్రతి, శాఖ సెమినార్ గ్రంథాలయంలో మరో ప్రతి ఉంచాలి. సిద్ధాంతవ్యాసం సి.డి. ని పిహెచ్.డి. ప్రకటించిన 30 రోజుల్లోగా న్యూఢిల్లీలోని యుజిసి కార్యాలయానికి పంపాలి. దాన్ని యుజిసి వారు ఇన్ ఫ్లిబినెట్ ద్వారా అన్ని విశ్వవిద్యాలయాలకూ, సంస్థలకూ అందుబాటులోకి తీసుకువస్తారు. మరో సి.డి. ప్రతిని విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో పొందుపరచాలి. ఈ విధంగా అభ్యర్థి రెండు హార్డ్ బౌండ్ ప్రతులను, రెండు సి.డి.లను సమర్పించిన అనంతరమే పరీక్షల నియంత్రణాధికారి పిహెచ్.డి. డిగ్రీని ప్రదానం చేస్తున్నట్టు ప్రకటన విడుదల చేస్తారు.

**గమనిక**: ఈ నియమనిబంధనలో ఎవైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయంలోని స్టాండింగ్ కమిటీ నిర్ణయం తీసుకోవలసివుంటుంది.